రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ధారూరు తహసీల్దార్ సాజిదా బేగం

ధారూరు, మే 10 : ధారూరు మండల పరిధిలోని రైతులు, ప్రజలు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ధారూరు తహసీల్దార్ సాజిదాబేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 12 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు మూడు బృందాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి బృందానికి తహసీల్దార్ గణేశ్, రెండో బృందానికి తహసీల్దార్ సంధ్య కలెక్టర్ కార్యాలయానికి, మూడో బృందానికి నైమతల్లి/వెంట్ర మణరెడ్డి సహాయకులుగా ఉంటారని తెలిపారు. మొదటి బృందానికి సాజిదా బేగం తహసీల్దార్ ధారూరు, అనిల్‌బాబు డిప్యూటీ తహసీల్దార్ పరిగి, ప్రకాశ్ సీనియర్ అసిస్టెంట్ తహసీల్దార్ కార్యాలయం ధారూరు, శ్రీహరి సర్వేయర్ తహసీల్దార్ కార్యాలయం ధారూరు, గోవర్ధన్ ఎంఆర్ఐ తహసీల్దార్ కార్యాలయం మోమిన్‌పేట్, శ్వేత జూనియర్ అసిస్టెంట్ కలెక్టర్ కార్యాలయం వికారాబాద్, ఎంపి హనుమంతు కంప్యూటర్ ఆపరేటర్ తహసీల్దార్ కార్యాలయం బంట్వారం, శశికళ ఆఫీస్ సబార్డినేట్ తహసీల్దార్ కార్యాలయం వికారాబాద్‌కు కేటాయించారు. రెండో బృందానికి శ్రీనివాస్ తహసీల్దార్ కోట్‌పల్లి, విజయేందర్ డిప్యూటీ తహసీల్దార్ ధారూరు, నరేందర్ సీనియర్ అసిస్టెంట్ తహసీల్దార్ కార్యాలయం పరిగి, సాయికిరణ్ సర్వేయర్ తహసీల్దార్ కార్యాలయం కోట్‌పల్లి, మాధవరెడ్డి ఎంఆర్ఐ తహసీల్దార్ కార్యాలయం మర్పల్లి, నరేశ్ జూనియర్ అసిస్టెంట్ కలెక్టర్ కార్యాలయం వికారాబాద్, జగదీశ్ కంప్యూటర్ ఆపరేటర్ తహసీల్దార్ కార్యాలయం కోట్‌పల్లి, కిష్టప్ప ఆఫీస్ సబార్డినేట్ తహసీల్దార్ కార్యాలయం ధారూరుకు కేటాయించారు. మూడో బృందంలో దీపక్ సంసాన్ హసీల్దార్ కలెక్టర్ కార్యాలయం వికారాబాద్, మహేశ్ డిప్యూటీ తహసీల్దార్ బంట్వారం, రవికిశోర్ సీనియర్ అసిస్టెంట్ కలెక్టర్ కార్యాలయం వికారాబాద్, స్వప్న ఎంఆర్ఐ తహసీల్దార్ కార్యాలయం ధారూరు, శ్రీనివాస్ సర్వేయర్ తహసీల్దార్ కార్యాలయం మర్పల్లి, శివయ్య రికార్డ్ అసిస్టెంట్ తహసీల్దార్ కార్యాలయం బంట్వారం, శ్రీనివాస్ కంప్యూటర్ ఆపరేటర్ తహసీల్దార్ కార్యాలయం మర్పల్లికి కేటాయించారు.

మూడు బృందాలు పర్యటించనున్న గ్రామాలు

తేది	బృందం	గ్రామం
12	మొదటి	ఎబ్బనూరు
	రెండవ	హరిదాస్‌పల్లి
	మూడవ	చింతకుంట
13	మొదటి	దోర్నాల్
	రెండవ	గురుదోట్ల
	మూడవ	కుమ్మరిపల్లి
14	మొదటి	మున్నూర్‌సోమారం
	రెండవ	కుక్కింద
	మూడవ	కెరెళ్లి
15	మొదటి	మోమిన్‌కలాన్
	రెండవ	మోమిన్‌ఖుర్దు
	మూడవ	అంతారం
16	మొదటి	నాగారం
	రెండవ	రాజాపూర్
	మూడవ	కొండాపూర్‌ఖుర్దు
17	మొదటి	తరిగోపుల
	రెండవ	మైలారం
	మూడవ	నాగుసాన్‌పల్లి
19	మొదటి	నాగసముందర్
	రెండవ	బూరుగుగడ్డ
	మూడవ	రుద్రారం
20	మొదటి	ధారూరు
	రెండవ	రాంపూర్
	మూడవ	గట్టేపల్లి



గతంలో కురిసిన వర్షాలకు కూలిన ఇల్లు

వికారాబాద్ మండలంలో 6 నెలల క్రితం కురిసిన భారీ వర్షాలు

అందని సాయం.. బాధితుల ఎదురుచూపులు

కూలిపోయిన పలు ఇండ్లు

- ప్రభుత్వానికి నివేదికలు అందజేసిన అధికారులు
- కొంతమందికే అందిన నష్టపరిహారం
- ఆందోళనలో సాయమందని బాధితులు

వికారాబాద్, మే 10 : వికారాబాద్ పట్టణంతోపాటు మండలంలోని ఎర్రవల్లి, గోధుమగూడ, కామరెడ్డిగూడ, గుడుపల్లి, కొత్తగడి, బూర్గుపల్లి తదితర గ్రామాల్లో 6 నెలల క్రితం భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలు ఇండ్లు కూలిపోయాయి. దీనిపై అప్పటి అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేశారు. ప్రభుత్వం బాధితులకు ఒక్కొక్కరికి రూ.16,500 అందజేసింది. వికారాబాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 12 మందికి నష్టపరిహారం అందజేసింది. అదే సమయంలో తమ ఇండ్లు కూడా కూలిపోయాయని వికారాబాద్ మండలం మైలార్‌దేవరంపల్లి గ్రామానికి చెందిన సమీన, చాకలి లలిత, భీమమ్మ తదితరులు వాపోయారు. గ్రామంలో మరికొంత మంది ఇండ్లు కూడా కూలిపోయాయని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం లేదా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భయంతో బతుకుతున్నాం

కురిసిన భారీ వర్షాలకు బండల ఇల్లు ఒక పక్క కూలిపోయింది. మరో పక్కన పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో ఇంట్లో ఉండేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. భర్త లేకపోవడంతో ఇద్దరు కుమారులను చదివించుకునేందుకు ఆర్థిక స్థోమత సరిపోవడంలేదు. వ్యవసాయం చేసుకుందామంటే కనీసం భూమి కూడా లేదు. నిత్యం కూలీ, నాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. అప్పులు తెచ్చి ఒక పక్క కూలిన ఇంటికి మరమ్మతులు చేశాం. మరో పక్క పగుళ్లు ఏర్పడడంతో ఎప్పుడు కూలుతుందోననే భయంతో బతుకుతున్నాం. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే కొత్త ఇంటిని నిర్మించుకుంటాం.

- చాకలి లలిత, మైలార్‌దేవరంపల్లి, వికారాబాద్

సొంత ఇల్లు లేక ఇబ్బందులు

మైలార్‌దేవరంపల్లి గ్రామంలో చెరువు సమీపంలో రెండు ఎకరాల భూమి ఉన్నది. భర్త యూసుబ్, కుమారుడితో కలిసి ఉంటున్నా. కూలీ పనులు చేస్తే గాని జీవనం గడవడం కష్టం. దీనికితోడు 6 నెలల క్రితం భారీ వర్షం కురిసి పడుకున్న సమయంలో ఇల్లు సగభాగం కూలిపోయింది. ప్రాణాలతో బయటపడ్డాం. గ్రామస్తుడొకరు మాకు ఆశ్రయం కల్పించారు. కూలిన ఇంటిని వదిలివెళ్లాం. సొంత ఇల్లు లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం అప్పట్లో వర్షానికి కురిసిన ఇండ్లకు సాయం అందజేసింది. కాని మాకు అందలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే బాగుంటుంది. సొంతింటిని నిర్మించుకుంటాం. మేము అన్ని విధాల అర్హులమే.

- సమీన, మైలార్‌దేవరంపల్లి, వికారాబాద్

నష్టపరిహారం అందించాలి

గతంలో కురిసిన వర్షాలకు ఇల్లు ఓ పక్క కూలిపోయింది. ఇంట్లో నలుగురం కుటుంబ సభ్యులముంటాం. రెండు ఎకరాల భూమి ఉన్నది. కూలీ పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాం. ఉన్న ఇల్లు కూడా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోననే భయం గుప్పెట్లో బతుకుతున్నాం. కూలిపోయిన ఇంటికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తే బాగుంటుండే. ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నాం. ప్రభుత్వం, అధికారులు స్పందించి మా లాంటి అర్హులైన, ఇల్లు కూలినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వం సాయమందిస్తే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటాం.

- భీమమ్మ, మైలార్‌దేవరంపల్లి, వికారాబాద్

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



మహిళలకు కుట్టుమిషన్‌లు, సర్టిఫికెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పరిగి, మే 10 : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో 3 నెలలు ఉచితంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు కుట్టుమిషన్‌లు, సర్టిఫికెట్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి, స్వయం ఉపాధి మార్గాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు బీసీ, ఎస్టీ, మైనారిటీల వారికి సైతం నిర్వహించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం భారత్-పాక్ మధ్య జరుగుతున్న దాడులలో మరణించిన సైనికుడు మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. సైనిక కుటుంబాలకు అండగా ఉందామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో డిఫెన్స్ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబూ మోజెస్, పరిగి, కులకచర్ల మార్కెట్ కమిటీల చైర్మన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామంలో గ్రామంలోని మురుగునీరంతా ఒక చోటికి చేరుకోగా అక్కడి నుంచి పారే సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల మురుగునీరు ఇండ్ల మధ్యే నిలిచిపోతున్నది. దీంతో తాము దోమల బెడదతోపాటు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. వ్యాధులు వ్యాప్తి చెందే ఆస్కారముంటుందన్నారు. మురుగు నిలువకుండా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకొని ప్రజారోగ్యానికి బాసటగా నిలువాలని కోరుతున్నారు. - కొడంగల్, మే 10

కేవైసీ స్కాంతో తస్మాత్ జాగ్రత్త

ఎస్‌హెచ్‌వో గిరి

యాలాల, మే 10 : నో యువర్ కస్టమర్ స్కామ్ అనేది ఒక రకమైన మోసమని ఎస్‌హెచ్‌వో గిరి అన్నారు. శనివారం కేవైసీ స్కాం, సైబర్ నేరాలపై వారు మాట్లాడుతూ.. ఎస్ఎంఎస్‌లో, వాట్సప్‌లో కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే లింక్స్‌ను ప్రజలు క్లిక్ చేయకూడదన్నారు. కేవైసీ అప్‌డేట్ కోసం బ్యాంకులు ఎలాంటి లింకులు పంపవన్నారు. మొబైల్ నెంబర్, బ్యాంకు అకౌంట్ వివరాలు, డెబిట్ కార్డు నెంబర్, పిన్, ఓటీపీ లాంటి సున్నిత వివరాలను ఎవరితో షేర్ చేసుకోవద్దన్నారు. ప్రజలు వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లను సందర్శించకూడదన్నారు. ప్రస్తుతం రోజురోజుకూ పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి స్నేహితులు, బంధువులకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్‌ఫోన్‌లో వచ్చే లోన్ యాప్‌ల జోలికి పోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీసులకు సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత అకౌంట్లు బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పోలీసు అధికారులమని చెప్పి నేరస్తులు మీపై డ్రగ్స్ కేసు నమోదైందని, అసాంఘిక శక్తులతో సంబంధాలున్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే సంబంధిత సమాచారం పోలీసులకు అందించాలన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1930కి డయల్ చేయాలని సూచించారు.

హైటెక్ సిటీలో మాక్ డ్రిల్

కొండాపూర్, మే 10 : అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రత కోసం ఆదివారం హైటెక్ సిటీలోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మాక్ డిజాస్టర్ డ్రిల్‌ను నిర్వహించారు. భారీ అగ్ని ప్రమాదం లేదా సామూహిక ప్రమాదం వంటి పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. ఇందులో హాస్పిటల్ వైద్య సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, ఫైర్ సర్వీస్ సిబ్బంది, పోలీస్, అంబులెన్స్ సేవల బృందాలు భాగస్వామ్యమయ్యాయి. అన్ని విభాగాలు అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి పనితీరు కనబరచాలో ప్రదర్శించారు.

కార్మికుడు మృతి

తాండూరు రూరల్, మే 10 : సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కరణ్‌కోటలో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం.. తాండూరు మండలం సీసీఐ(కరణ్‌కోట)లోని పంపుహౌజ్ వద్ద హుస్సేన్ అలీ(39) విధులు నిర్వహిస్తున్నాడు. 9న నైట్ డ్యూటీకి పంపుహౌజ్ వద్దకు వచ్చాడు. 10న ఉదయం 6 గంటల వరకు డ్యూటీ ముగించుకోవాల్సి ఉండగా.. ఎంతకూ రాకపోవడంతో అదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సోదరుడు ఖాసీంఅలీ పంపు హౌజ్ వద్దకు వెళ్లాడు. అప్పటికే సోదరుడు కింద పడి ఉండడాన్ని చూసి, హుటాహుటిన చికిత్స నిమిత్తం తాండూరులోని దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే చనిపోయాడని స్పష్టం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్దేముల్‌లో సుమారు మూడున్నర ఎకరాల చెరుకు తోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైనట్టు రైతు జితేందర్‌రెడ్డి తెలిపాడు. సుమారు రూ.3లక్షలకు పైగా నష్టం వాట్లినట్టు వాపోయాడు. సర్కారు ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. - పెద్దేముల్, మే 10

పూడూరు మండలం కెరవెల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను శనివారం సాయంత్రం పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి విడుదల చేశారు. ఈ నెల 16న సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరుకావాలని నిర్వహణ కమిటీ వారు మహేశ్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే విడుదల చేశారు. - పరిగి, మే 10

దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో కొంతకాలంగా 1వ వార్డులో ప్రజలకు తాగునీటి ఎద్దడి నెలకొన్నదన్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి శనివారం నూతన మోటార్ పంపు సెట్‌ను అందజేసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. - దోమ, మే 10

కులకచర్లకు చెందిన బైరం నవీన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయగా.. నవీన్‌కు 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినట్లు రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేశ్ తెలిపారు. - కులకచర్ల, మే 10

వాహన తనిఖీలు

పెద్దేముల్, మే 10 : మండల పరిధిలోని గోట్లపల్లి 'వై' జంక్షన్‌లో సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం తాండూరు రూరల్ సీఐ నగేశ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. లైసెన్స్ ఉండాలి. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. ఇన్సూరెన్స్ కూడా కచ్చితంగా వాహనాలకు ఉంచుకోవాలి. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అతి వేగంతో కూడా వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. తనిఖీల్లో పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, ప్రొబేషనరీ ఎస్ఐ పుష్పలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులు

వికారాబాద్, మే 10 : భారత్-పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు శనివారం సాయంత్రం వికారాబాద్‌లో పట్టణ ప్రజలు నివాళులర్పించారు. వికారాబాద్‌లోని న్యూ గంజ్ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.

NT-336491-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నెంబర్ ప్లేట్ లేకుంటే సీజ్

స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా విస్తృత తనిఖీలు

యాలాల, మే 10 : మండల పరిధిలోని లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో శనివారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ఎస్‌హెచ్‌వో గిరి తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై జరిమానా విధించారు. అనంతరం వారు మాట్లాడూతూ.. ఒరిజనల్ రిజిస్ట్రేషన్ కార్డు ఆధారంగా నెంబర్ ప్లేట్‌ను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తరచూ కావాలని నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామని పేర్కొన్నారు. వాహనదారులు అతి తెలివికి పోయి అంకెలు, అక్షరాల్లో మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల చాలా మంది తమ వాహనాల నెంబర్ ప్లేట్‌లపై ఇంగ్లీషు అక్షరాలను పోలి ఉన్న అంకెలను అమర్చుకొంటున్నారన్నారు. మరికొందరు నెంబర్‌లో ఒక అంకెను చెదరగొట్టి వాహనాలను తిప్పుతున్నారన్నారు. ఇంకొందరు ఒకే నెంబర్ ప్లేట్‌తో రెండు వాహనాలను నడుపుతున్నారన్నారు. ఇతర రాష్ట్ర వాహనాలు సైతం అనుమతి లేకున్నా ఇక్కడి నెంబర్ ప్లేట్‌లు తగిలించుకొని తిప్పుతున్నారన్నారు. ముఖ్యంగా వీకెండ్‌లు, పండుగల రద్దీ దృష్ట్యా వైట్ నెంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకొని ట్రిప్పులు కొడుతున్నాయన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంవీ యాక్ట్ 1989 ప్రకారం, ఎంవీ యాక్ట్ 50, 51 నిబంధనల ప్రకారం.. ద్విచక్ర వాహనాలు, లైట్ మోటర్ వెహికిల్ కార్ల రిజిస్ట్రేషన్ అంకెల అక్షరాలు ఖచ్చితంగా వైట్ ప్లేట్‌పై బ్లాక్ కలర్‌లో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్ఐ వినోద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలి

వికారాబాద్, మే 10 : మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ తెలిపారు. శనివారం వికారాబాద్‌లోని ఆటో కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే డ్రైవర్ లను కఠినంగా శిక్షించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ బీఎన్ఎస్ సెక్షన్ 106 (1)(2) లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మికుల సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిపాల్ తదితరులు

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668

ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962